# చీకటి బ్రతుకు

జి. శారద

శ్రీకాంత్‌కు ప్రపంచము 'నా' అనే వాళ్ళ అమ్మ, చెల్లి శాంతి మాత్రమే శ్రీకాంత్ బి.ఎ. చదివే రోజులలో తండ్రి పోయాడు శ్రీకాంత్ బి.ఎ. వరకే చదువగలిగి నందుకు చాల సిగ్గు పడేవాడు కాని, ఆ పరిస్థితులలో చేసే దేమీ లేక తండ్రి అకాలమరణం వలన కుటుంబ భారం నెత్తిమీద పడటం వలన ఉద్యోగము కోసము వెతక సాగాడు, శ్రీకాంత్ తల్లి భర్తపోయిన దుఃఖం ఓవైపున చిన్న తనంలోనే కొడుక్కి ఇటు బబాధము అప్పచెప్పిన బాధ మరోవైపున ఈ రెంటి మధ్య కుమిలిపోతూ కృశించిపోయింది తల్లి చివరకు ఆమె మంచం పట్టింది ఆమె పోతూ, పోతూ, చెల్లి శాంతిని అన్న చేతిలో పెట్టి నాయనా! నేను వెళ్ళి పోతున్నా చెల్లి జాగ్రత్త! దానిని ఓ యింటి దానిని చేయ్! అంత కంటే నేను కోరుకునేది మాత్రం ఏముంటుంది అంటూ చివరి సారిగా కన్ను మూసింది. "అమ్మా! ఆవిషయం కూడ నీవు నాతో చెప్పాలి? "అంటూ మను కున్నాడు. కాని అతని నోటినుండి మాట పెగలలేదు నోట్లోమాట నోట్లో నోట్లోనే ఉండిపోయింది.

ఉదయం తొమ్మిది గంటలకు కాస్త ఎంగిలిపడి ఇంట్లోనుంచి బయలుదేరాడు శ్రీకాంత్ ఉద్యోగము కోసము వెతకవలసిన చోట్లల్లా వెళ్ళాడు కాని ఉద్యోగము దొరికే సూచనే లేదు ఉదయము నుండి తిరిగితిరిగి మచ్చెమటలు పోశాయి. తల గిర్రున తిరిగి పోతుంది సాయంకాలము 6 గంటలు కావస్తుంది ఎలాగో తడపడుతూ నడక సాగించాడు అన్నయ్య రాక కోసము నిరీక్షించిన శాంత గుమ్మంలోనే ఎదురైంది. అన్నయ్యా! ఉద్యోగము దొరికిందా అంటూ లేదమ్మా ఎక్కడ దొరకలేదు. ఉద్యోగము కోసమె తిరగడమె ఉద్యోగంగా మారి పోయింది. అంటూ నిట్టూర్చాడు శ్రీకాంత్ ఎందుకన్నయ్యా, అలా బాధపడతావు. నారుపోసిన వాడు నీరు పోయడా" అంటూ శాంత రెండు బంగారుగాజులు తీసి ఇచ్చింది. ఒద్దు శాంత ఒద్దు తీసుకో అన్నయ్యా, మళ్ళి నీకు ఉద్యోగము దొరికాక చేయించుకో వచ్చు, శ్రీకాంతకు ఎక్కడ ఉద్యోగము దొరకలేదు. రిక్షా లాగసాగాడు. రాళ్ళు మోయ సాగాడు సాధ్యమయిన పనులన్నీ ఎలాగో చేసి డబ్బుసంపాదించ సాగాడు.

ఆ సాయంత్రము ఎలాగో ఇంటికి బయలుదేరాడు. తడబడుతూ ముందుకు సాగాడు ఆకాశం భూమీ ఏకమై పోతున్నట్టు ఆ ప్రయత్నంలోనే దగ్గర దగ్గరగా వస్తున్నట్టు చూచాడు. తాను రబ్బరు బొమ్మలా గాలిలో ఎగిరి పోతున్నట్టు ఊహించుకో సాగాడు శ్రీకాంత్ మనసు రెక్కలులేని పక్షిలా రెపరెప కొట్టుకోవడం గమనించాడు. ఏదో విభ్రాంతి ఏమో భయం శ్రీకాంత్‌ను ఆవహించింది శరీరము స్తంభించి పోతుంది అడుగులో అడుగు వేసుకుంటూ నెమ్మదిగా గార్డెన్ లోకి చేరాడు ఇంటికి వెళ్ళటానికి ఏమో. భయం కాసేపు అక్కడే కూర్చోవాలనీ ఉంది.

చల్లని గాలి చలిచలిగా, కాని శ్రీకాంత్ కెందుకో ఊపిరాడటంలేదు విద్యుద్దీపాలు ఆయన నేత్రాలల్లో, కాదు గుండెల్లో వెలుగుతున్నాయ్. కాని మనసు చుట్టూ చీకటి దొంతరులు చీకట్లో వెలుగుని వెతుకుతున్నట్టు వెలుగుతో చీకటిని గాలిస్తున్నట్టు శ్రీకాంత్ అటూఇటూ తేరిపార చూచాడు చుట్టూ పచ్చిక బయలు వెచవెచ్చగా శ్రీకాంత్‌ను ఆహ్వానిస్తున్నట్టు.

శ్రీకాంత్ ఒకచోట నెమ్మదిగా వెలికిలబడ్డాడు ఒక్కసారి కళ్ళుగట్టిగా మూసుకున్నాడు కళ్ళుమూసుకుంటె ఒక్కొక్క దీపము వెయ్యి దీపాల్లాగా అగుపించాయి. కళ్ళు తెరిస్తే ఆకాశం లోని చంద్రుడు తనను చూచి నవ్వుతున్నట్టు! దూరంగా పక్షులు కిలకిలలు గిలిగింతలు పెడుతున్నాయ్.

శ్రీకాంత్‌కు జీవితం ఓ విషవలయంగా కనిపించింది, మనషి అనే వేటగాడు సన్నని లతల మాయగా, మమతగా కనిపించింది అందులో చిక్కుకున్న మనిషి. చేపలా గిలాగిలా తన్నుకుంటాడు, అది వలగా తెలుసుకున్న వాడు విలపిస్తారు, ఏవరో తనను వెన్నాడుతున్నట్టు శ్రీకాంత్ గమనించాడు. రూపులేని ఆకారం, ఆకారంలేని నిరాకారం వెంబడిస్తోంది, కాని, ఆ మరుక్షణం లోనే గ్రహించాడు ఎవరో కాదు తన మనస్సు! తన నీడను చూచి తానే భయపడ్డాడు, శాంత తనకోసము ఎదురుచూస్తూ వుండొచ్చు అని నడక సాగించాడు,

(తరువాయి 14వ పుటలో)

## NOTICE

### IN THE COURT OF THE ADDL. CHIEF JUDGE SMALL CAUSES COURT HYDERABAD.

O. S. No 873 of 1971

Between :

Oriental Hardware Co. Plaintiff

And

VenkateswaraEngineering Co. Defendant

To

M/s. Venkateswara Engineering Co., per its Partner Shri Venkaiah, H. No. 1-3-132/1, Kamareddy

Please take notice that the above suit field against you for recovery of money due to the plaintiff is posted for your appearance to 20-6-1972 at 11 A:M If you fail to appear the matter will be heard and decided ex-parte.

G.V.R. MOHANA RAO,
Advocate for plaintiff.

## NOTICE

### IN THE COURT OF IInd ADDL. JUDGE: CITY CIVIL COURT, HYDERABAD

O. S. 591 of 1971.

Between -

The Hyderabad Allwyn Metal works Ltd, Sanathnagar, Hyderabad-18 —Plaintiff

AND

1. The Ryalaseema Bottling Co,, 11-144, Chidambara Rao St., Kurnool-3. rep. by its Managing Partner, T.V. Sivaiah.
2. T.V. Sivaiah, Managing Partner, The Rayalaseema Bottling Co., 11—144, Chidambara Rao St., Kurnool. —Defendants

The above suit for the recovery of Rs. 13,925-00 together with interest and costs stands posted for trial at 11 A M. on 21-6-1972 before the IInd Additional Judge, City Civil Court Hyderabad. In default of appearance of the defendants at the said time in the above said Court, the suit will be decreed ex-parte.

S. Dasaradharama Reddi,
Counsel for the plaintiff.

## చీకటి బ్రతుకు

(11వ పుట తరువాయి)

శాంత వంట ముగించి ఇవతలకి వస్తుండగా బల్లపై శ్రీకాంత్ డైరీ కనిపించింది, ముందు చూడకూడదనే అనుకుంది కాని మళ్ళీ తీసి చదివింది. జనవరి 7 నాకు ఉద్యోగము దొరికిందని నీతో అబద్ధము చెప్పాను కదూ! చెల్లీ నీతో అబ ము ఆడినందుకు క్షమిస్తావు ఽ దూ!

జనవరి : 8 నేను ఆరోజు ఇంటికి తొందరగా వస్తే తొందరగా వచ్చావేమి అన్నయ్యా? నువ్వు అడిగావు నిజంగా నేను ఆరోజు రాళ్ళు మోస్తుండగా రాయి నామీదపడి పడ తావలిచెప్ప లేదు. ఎక్కెక్కి రిజాలాగేవాడిని. ముచ్చెమటలు పోసేవి. కాని నీరసంగా ఉన్న లోపల ఎంత బాధగా ఉన్న పైకి మాత్రము చిరునవ్వుతో ఉ డేవాడిని నేను ప్రొద్దస్తమానము కష్టపడుతున్నానని చెపితే నువ్వు భరించలేవని నీతో అబద్ధము మాడినందుకు తప్పును క్షమిస్తావు కదూ! చెల్లి.

శ్రీకాంత్ నుదుటి పై పట్టిన చమటను తుడుచుకోవటానికి జేబులో నున్న రుమాలు తీశాడు. జేబులో రుమాలు మాత్రమే ఉంది. డైరి కనిపించలేదు. శ్రీకాంత్ తల గిర్రున నట్టయింది చేతులు కాళ్ళు వణక సాగాయి ఎలాగో పరుగెత్తుకుంటూ ఇంటికి వచ్చాడు. శాంత. శాంత అంటు గట్టిగా పిలిచాడు, శాంత కనిపించలేదు. ఇల్లంతా నిశ్శబ్దంగా ఉంది బల్లపై గాలికి రెపరెప లాడుతున్న కాగితము కనిపించింది తీసి చదువసాగాడు.

శ్రీకాంత్ అన్నయ్యా!

నువ్వు వెళ్ళాక నీ డైరీ చూశాను ముందు తీయకూడదని అనుకున్నాను. కాని మళ్ళీ తీసి చదివాను నా మూలంగా నువ్వు ఇన్ని కష్టాలు పడుతుంటే నేను భరించలేనన్నయ్యా! అందుకని నేను దూరంగా అమ్మనాన్నల దగ్గరికి వెళ్ళుతున్నాను. నిన్ను ఒంటరివాణ్ణి చేసి వెళ్ళుతున్నందుకు తప్పు క్షమిస్తావు కదూ! అన్నయ్యా! ఎక్కవెదికిన కనిపించని నీచెల్లి

శాంత

శ్రీకాంత్ శాంతా! శాంతా! అంటూ భోరున ఏడ్వసాగాడు చేసేదేమి లేక,